క్లుప్తంగా

ఎడ్ల బండలాగుడు పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

సోమశిల: అనంతసాగరం మండలం కమ్మవారిపల్లి, పడమటినాయుడుపల్లికి చెందిన ధర్మపల్లెమ్మ దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం యంబులూరి వెంకటరమణయ్య, దెయ్యాల రమేష్ ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మైదుకూరుకు చెందిన ఎడ్లు మొదటి బహుమతి సాధించగా రూ.40 వేలు అందజేశారు. రెండో బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతి రూ.20,116, నాల్గో బహుమతి రూ.10,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ ఉరిబిండి ప్రభాకర్‌రెడ్డి కుమారుడు ఉరిబిండి చేతన్‌రెడ్డి, ఆత్మకూరు సీఐ వేణు, అనంతసాగరం ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డిలను సన్మానించారు.

120 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లను పంపిణీ చేస్తున్న కందల రాజారెడ్డి

అల్లూరు: సంక్రాంతి సందర్భంగా సోమవారం స్థానిక కేఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కందల రాజారెడ్డి ఆధ్వర్యంలో 120 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జోసఫ్, కమల్ సింగ్, అల్లాభక్షు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మర్రిపాడు: స్నేహితుడి జ్ఞాపకార్థంగా మండలంలోని తిక్కవరం ఎంపీయూపీ పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మర్రిపాడు పీహెచ్‌సీ వైద్యులు ప్రారంభించారు. శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ 10 ఏళ్ల నుంచి స్నేహితుడి కోసం ఇలా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయని, రక్త కణాలు తగ్గినప్పుడు రక్తం కావాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తే చాలా ఆరోగ్యంగా ఉంటారన్నారు. రక్తదాన శిబిరంలో 53 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువత అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి, ఇనకుర్తి నాగార్జున, మిత్రమండలి సభ్యులు గంగినేని విజయకుమార్, బత్తిన సుధాకర్, బోయపాటి నాగేశ్వరరావు, ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధి మధుసూదన్, గంగినేని నరేష్, రాటకొండ వినోద్, రాటకొండ భవదీప్, పవన్, సింహాద్రి, భాస్కర్, అరవింద్, జి ప్రసాద్ పాల్గొన్నారు.

పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరికుంటపాడు: రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులు, గొర్రెలు, మేకలు, పందుల పెంపకందారులు పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఇన్‌చార్జి పశువైద్యాధికారి ఎస్‌వీ రాఘవేంద్రశర్మ మంగళవారం విలేకరులకు తెలిపారు. గతంలో ఉన్న వైఎస్సార్ పశు నష్టపరిహారం పథకం స్థానంలో ఈ పశు బీమా పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. లబ్ధిదారుడి వాటా ఎస్సీ, ఎస్టీ, బీపీఎల్ లబ్ధిదారులు 20 శాతం, ఏపీఎల్ లబ్ధిదారులకు 50 శాతం వాటాగా నిర్ణయించారన్నారు. ఈ పథకంలో గరిష్టంగా ఒక కుటుంబానికి 5 గేదెలు, 50 మేకలు, గొర్రెలు, పందులకు పశు బీమా చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన పాడి రైతులు, జీవాల పెంపకందారులు సంబంధిత పశు వైద్య సిబ్బందిని సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోళ్ల లారీ బోల్తా



మనుబోలు : కోళ్ల లారీ అదుపు తప్పి బోల్తా పడి నలుగురు స్వల్పంగా గాయపడిన ఘటన మండల కేంద్రమైన మనుబోలులో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. చిత్తూరు జిల్లా పుంగనూరు నుంచి నెల్లూరుకు 1,080 కోళ్లతో వెళ్తున్న లారీ మనుబోలులో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. లారీ డ్రైవర్ సుజిత్, క్లీనర్ సందీప్‌తో పాటు మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. లారీలోని కోళ్లు జాతీయ రహదారిపై గుట్టలు, గుట్టలుగా పడిపోవడంతో సమీపంలోని కాలనీ వాసులు కోళ్ల కోసం ఎగబడ్డారు. నిమిషాల వ్యవధిలో కోళ్లన్నీ మాయమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఊరూరా సంక్రాంతి కోలాహలం

- మహిళలకు ముగ్గులు, యువతకు క్రికెట్, కబడ్డీ పోటీలు
- ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు
- పితృదేవుళ్లకు పూజలు
- కనుమ రోజున పాడి పశువులకు పూజ
- ముగిసిన మూడు రోజుల పండగలు



రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను భుజాలపై ఎత్తుకుని నృత్యం చేస్తున్న కళాకారులు



జలదంకి: సంక్రాంతి పండగ సందర్భంగా ఇంటి ముందు వేసిన ముగ్గు

ఆత్మకూరు: తెలుగు వారి పెద్ద పండగా సంక్రాంతిని ఊరూరా మూడు రోజులు కోలాహలంగా జరిగాయి. మంగళవారం కనుమతో పండగలు ముగిశాయి. పండగల నేపథ్యంలో మహిళలకు ముగ్గులు, యువతకు క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహించగా, ఎడ్ల బండలాగుడు పోటీలు జరిగాయి. సోమవారం మకర సంక్రమణ పుణ్యతిథి రోజు సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశిస్తాడు. ఆ రోజు సంక్రాంతి.. పెద్దల పండగ. గతించిన తమ కుటుంబ పెద్దలను తలుచుకుని వారి చిత్రపటాల వద్ద పిండి వంటలు నైవేద్యంగా పెట్టి, పూజలు చేయడంతో పాటు వారి పేరిట పేదలకు దుస్తులు అందజేయడం ఆనవాయితీ. పెద్దల పేరిట తర్పణాలు వదిలారు. తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి పెద్దలకు పిండి వంటలు, నైవేద్యాలు సమర్పించారు. పేదలకు శక్తి మేరకు దానాలు చేశారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఆలయాల్లో దర్శనాల కోసం సాయంత్రం వేళల్లో భక్తులు అధికంగా హాజరయ్యారు. జీఆర్‌పేటలోని లక్ష్మీ ఆండాల్ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహించారు. హరిదాసులకు శక్తి మేరకు వస్త్రాలతో పాటు పిండివంటలు అందజేశారు.

ఘనంగా కనుమ పండగ

మూడు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి పండగల్లో భాగంగా చివరి రోజు మంగళవారం కనుమ పండగను మహిళలు, రైతు కుటుంబాలు ఘనంగా నిర్వహించారు. తమ ఇళ్ల వద్ద పశువులను శుభ్రపరిచి వాటి కొమ్ములకు రంగులు వేశారు. అనంతరం మహిళలు గోవులకు పసుపు, కుంకుమలు పెట్టి లక్ష్మీదేవి స్వరూపంలా భావించి పూజలు చేశారు. అనంతరం వాటికి పొంగలి నైవేద్యాలు పెట్టి తినిపించారు.

పాడిపశువులకు ప్రత్యేక పూజలు

సంగం: కనుమ పండగను పురస్కరించుకుని మంగళవారం రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగం తూర్పువీధి, గంగమ్మ గుడి ప్రాంతాల్లో రైతులు పశువులకు ప్రత్యేక పూజలు చేశారు. ఏడాది పాటు తమతో పాటు కష్టపడిన గేదెలకు, గొర్రెలకు రంగులు వేసి పూజలు చేశారు. గొర్రెల దొడ్డిలో కనుమను పురస్కరించుకుని ప్రత్యేకంగా కాట్రాయుడు దేవుడికి పూజలు నిర్వహించారు. తమను, తమ పశువులను చల్లగా చూడాలని మొక్కుకున్నారు.

పల్లెల్లో అంబరాన్నంటిన సంబరాలు

ఆత్మకూరురూరల్: సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో యువకులు, మహిళలు చేపట్టిన కార్యక్రమాలు మిన్నంటాయి. సోమ, మంగళవారాల్లో సంక్రాంతి, కనుమ పండగలను పురస్కరించుకుని పేదలకు దానధర్మాలు చేశారు. మహిమలూరు, మురగళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలల క్రీడా మైదానాల్లో యువకులు క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. మరికొన్ని గ్రామాల్లో మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్నారు.

ఊరూరా సంబరాలు

జలదంకి: తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి సందర్భంగా మూడు రోజుల పాటు పల్లెలు సందడిగా మారాయి. తెలుగు లోగిళ్లు సందడిని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో మహిళలు పోటీలు పడ్డారు. చిన్నారుల ఆటలు, యువత ఆధ్వర్యంలో మినీ క్రికెట్ పోటీలు, స్లో సైక్లింగ్ పోటీలు, స్లో మోటార్ సైకిల్ పోటీలు, మోకు లాగు పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పోటీలు తదితరాలతో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాల్లో కనుమ రోజు చిన్నారులు గాలి పటాలు ఎగురవేసి సందడి చేశారు. పలు గ్రామాల్లో యువత ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కనుమ పండగను పురస్కరించుకుని పశువులను శుభ్రంగా కడిగి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొమ్ములకు రంగులు వేశారు.

ముగిసిన సంక్రాంతి సంబరాలు

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలంలో సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు వేడుకగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో పలు రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మండలంలోని జనార్దనపురంలో బిల్లుపాటి మల్లికార్జున ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా విజేతలకు ఎంపీటీసీ వంశీ బహుమతులు అందజేశారు. యువతులు ఇళ్ల ముందు వేసిన రంగవల్లులు ఆకర్షణీయంగా నిలిచాయి. కనుమ సందర్భంగా రైతులు పశువులకు పూజలు నిర్వహించారు.

ముగిసిన సంక్రాంతి వేడుకలు

ఉదయగిరి: తెలుగువారి సంప్రదాయాలు, సంస్కృతి మేళవించిన సంక్రాంతి పర్వదిన సంబరాలు మంగళవారం వరకు కోలాహలంగా జరుపుకున్నారు. బంధువులు, కొత్త అల్లుళ్లు, కూతుర్లతో కుటుంబ సభ్యులు సంతోషంగా ఈ సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కుటుంబ సభ్యులు గతించిన వారి పెద్దలను గుర్తుకు తెచ్చుకుని సమాధుల వద్దకు వెళ్లి వారికి ఇష్టమైన పదార్థాలను నైవేద్యాలుగా సమర్పించి దూపం వేశారు. కనుమ రోజు గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంట పొలాల్లో శీతకుండలు ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో యువతీ, యువకులకు క్రీడా, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

వైభవంగా సంక్రాంతి వేడుకలు

కలిగిరి: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం సంక్రాంతి పం ఢగను వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. మంగళవారం కనుమ పండగను సంబరంగా నిర్వహించారు. గ్రామాల్లో రైతులు తమ పాడి పశువులను పూజించారు. సంక్రాంతి సందర్భంగా బంధుమిత్రుల రాకతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

సంబరంగా సంక్రాంతి

దుత్తలూరు: మండలంలో మూడు రోజులుగా సంక్రాంతి పర్వదిన వేడుకలు సంబరంగా జరిగాయి. మండలంలోని రెడ్లదిన్నె ఎస్సీ కాలనీలో ఉండేల గురవారెడ్డి పేదలకు చీరలు పంపిణీ చేశారు. నర్రవాడలో కనుమ పండగ సందర్భంగా గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు

వరికుంటపాడు: సంక్రాంతి పర్వదినాన్ని మండల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. భోగితో ప్రారంభమై, కనుమతో కోలాహలంగా ముగిసింది. మకర సంక్రాంతి నాడు పితృదేవతలకు తర్పణాలు వదలడం, గతించిన పెద్దలను స్మరించుకుంటూ నూతన వస్త్రాలు పెట్టుకోవడం, సాయంత్రం సమాధుల వద్దకు వెళ్లి దూపదీప నైవేద్యాలు సమర్పించి పెద్దలను జ్ఞాప్తికి తెచ్చుకున్నారు. కనుమ రోజు గోవులను పసుపు కుంకుమ, పుష్పాలతో పూజించి అలంకరించారు. చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ పతంగులు ఎగుర వేశారు. మూడు రోజుల పాటు మహిళలు ఇళ్ల ముంగిట్లో రంగు రంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు.

పేదలకు చీరలు, నగదు పంపిణీ

సోమశిల: సంక్రాంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత మెట్టుకూరు ధనుంజయరెడ్డి అనంతసాగరం మండలం లింగుగంట, అనంతసాగరం, దేవరాయపల్లి గ్రామాల్లోని పేదలకు చీరలు, నగదు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగను పురస్కరించుకుని తమ స్వగ్రామం లింగంగుంట, పరిసర గ్రామాల్లో పేదలకు చీరలు, నగదు పంపిణీ ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో మెట్టుకూరు భాస్కర్‌రెడ్డి, మెట్టుకూరు సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

కావలి: పట్టణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి స్థానికంగా జరిగిన సంక్రాంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని సాయిమహాల్, వెంకటేశ్వర సినిమా హాల్ వద్ద జరిగిన సంక్రాంతి సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సాయిమహాల్ వద్ద జరిగిన కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని కళాకారులతో కలిసి స్టెప్పులు వేశారు.



ఆత్మకూరు: వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



ఆత్మకూరులో గోవుకు పసుపు, కుంకుమలతో పూజ చేస్తున్న మహిళ



సంగం: గేదెల కొమ్ములకు రంగులు వేస్తున్న దృశ్యం



ఆత్మకూరురూరల్: మహిమలూరులో సంక్రాంతి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రికెట్ జట్టు



ఉదయగిరి: ముగ్గుల పోటీలో ఆకట్టుకున్న ముగ్గు



జలదంకి: స్లో సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్న యువత



ఉదయగిరి: జనార్దనపురంలో బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం



దుత్తలూరు: చీరలు పంపిణీ చేస్తున్న మాజీ సొసైటీ అధ్యక్షుడు ఉండేల గురవారెడ్డి



ఉదయగిరిలో సమాధుల వద్ద పెద్దలకు నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు



సోమశిల: పేదలకు చీరలు, నగదు పంపిణీ

మహిళలకు ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మర్రిపాడు: మండలంలోని తిక్కవరంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ మండల యువత అధ్యక్షుడు చంద్రా నారాయణ స్వామి, నాయకులు గంగినేని విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎంపీపీ గంగినేని లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ ఏటా సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పని ఒత్తిడిలో ఉండే మహిళలకు ఈ పోటీలు ఒక ఆట విడుపులా ఉంటాయని, ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్లతో వారిలో ప్రతిభ వెలుగుచూడడంతో పాటు సంస్కృతి సంప్రదాయాలు కొనసాగుతాయన్నారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి బి స్వప్న, ద్వితీయ బహుమతి జి శ్రీదేవి, తృతీయ బహుమతి బి మహిత అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ బోయపాటి నాగేశ్వరరావు, ముప్పాళ్ల తిరుపతి, బోయపాటి సుబ్బరాయుడు, పోతులూరి వెంకటేశ్వర్లు, కత్తి పద్మారావు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



కలిగిరి: వీరారెడ్డిపాలెంలో బహుమతులు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి

కలిగిరి: మండలంలోని వీరారెడ్డిపాళెంలో కలిగిరికి చెందిన వీరరాఘవ ఏజెన్సీ, విప్రో సంస్థల సహకారంతో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 10 మంది విజేతలకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మూలి రాధాకృష్ణారెడ్డి, నర్రావుల అంకిరెడ్డి, బాపతి శ్రీనివాసులురెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేతలకు సన్మానం



మైనార్టీ నేతలను సన్మానిస్తున్న స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు

ఉదయగిరి: ఉదయగిరిలోని ఏబీఎం చర్చి ఆవరణలో మంగళవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీకి చెందిన క్రిస్టియన్ మైనార్టీ నేతలను స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఘనంగా సన్మానించారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ జనరల్ సెక్రటరీగా ఎల్.అశోక్‌కుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీ నల్లిపోగు ప్రసాద్, ఐటీ వింగ్ జిల్లా సెక్రటరీగా ఎల్.సామ్రాట్ నియమితులైన సందర్భంగా వారికి సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో పార్టీ గెలించేందుకు తమవంతు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు జి.ఓబుల్‌రెడ్డి, పంచాయతీ ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఎస్దాని, ఉప్పుటూరి శ్రీను, షంషీర్, రమణ తదితరులున్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

ఉదయగిరి: మండలంలోని జి.చెర్లోపల్లి పంచాయతీ వడ్డిపాళెం చెరువు సమీపంలో నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరంపై మంగళవారం తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. 9 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకువడంతో పాటు రెండు కోళ్లు, రూ.12,760 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వైఎస్సార్, మేకపాటిలకు ఘన నివాళులు



దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సంగం: సంగంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి బ్యారేజీ వద్దనున్న దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి, దివంగత ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్యవైశ్య నాయకులు అనుమాలశెట్టి రామారావు, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ రవీంద్రబాబు, మండల యువత అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నాయకులు జహంగీర్, శివ, మహేష్ తదితర్గులు పాల్గొన్నారు.

పశువులు మేపొద్దన్నందుకు రైతుపై దాడి

ఆత్మకూరు: తన పొలంలో మేకలు, గేదెలు మేపేందుకు తోలడం సరికాదని ప్రశ్నించినందుకు రైతుపై దాడికి పాల్పడిన ఘటన మండలంలోని నాగులపాడులో మంగళవారం జరిగింది. ఎస్సై కె.ముత్యాలరావు సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన పేర్నాటి ప్రవీణ్ తన పొలంలో పిల్లి పెసర, తదితర విత్తనాలు చల్లి ఉన్నాడు. అయితే డి సంజీవరెడ్డి అనే వ్యక్తి తన పశువులతో పాటు మేకలను ప్రవీణ్ పొలంలో తోలి మేపుతున్నాడు. తన పొలంలో పశువులను మేపడంపై ప్రశ్నించడంతో సంజీవరెడ్డి తన చేతిలోని కర్రతో ప్రవీణ్‌పై దాడి చేశాడు. తలకు గాయం కావడంతో రక్తస్రావం అయింది. దీంతో ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు



ట్రోఫీతో విజేతలు, నిర్వాహకులు



క్రికెట్ మొదటి బహుమతిని అందజేస్తున్న ఎంపీ బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మర్రిపాడు: సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండలంలోని చుంచులూరులో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో చుంచులూరు హోం టీం విజయం సాధించింది. మంచాలపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. మొదటి బహుమతి విజేతలకు రూ.10,166 బొటిక శ్రీనివాసులు, రెండో బహుమతి విజేతలకు రూ.5,116 చీలపోగు పెద్ద కొండయ్య నగదు బహుమతిని అందజేశారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయమన్నారు. క్రీడలతో మానవ సంబంధాలు మెరుగు పడుతాయన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కలిశెట్టి రాజేంద్రకుమార్, ఇందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఈదల పెద్ద కొండయ్య, యలగాల వెంకటరమణయ్య, మురుకూటి సుబ్బారెడ్డి, చుంచులూరు యూత్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

అల్లూరు: మండలంలోని ఇస్కపల్లిలో సంక్రాంతి సందర్భంగా బీఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందజేశారు. సోమవారం రాత్రి ఇస్కపల్లిలో ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, సర్పంచ్ రంజిత్, వైఎస్సార్‌సీపీ నాయకులు నీలం సాయికుమార్, బీద రమేష్, ఉస్మాన్, భాస్కర్, మోహన్ రెడ్డి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రికెట్ విజేత అనంతసాగరం

సోమశిల: అనంతసాగరం మండలం ఉప్పలపాడులో సంక్రాంతి పండగను పురస్కరించుకుని నిర్వహించిన ప్రీమియర్ లీగ్ 2024 క్రికెట్ పోటీల్లో అనంతసాగరం జట్టు విజయం సాధించింది. వీరికి మొదటి బహుమతిగా రూ.15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు ఊరిబిండి చేతన్‌ఎడ్డి, ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొద్దుకూరు వెంకటేశ్వరరెడ్డి, మహేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్గనైజర్లు శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.